# బాలల సంరక్షణ.. సామాజిక బాధ్యత




**మానవ హక్కుల ప్రకటన అనంతరం బాలల హక్కులు కూడా మానవహక్కులేననే స్ఫూర్తితో ఐక్యరాజ్యసమితి 1959లో బాలల హక్కుల ప్రకటన (Declaration of Rights of the Child) ను చేసింది. దీనివల్ల ప్రపంచ వ్యాప్తంగా బాలల హక్కులకు ప్రాధాన్యం ఏర్పడింది. ఈ ప్రకటనలో మొత్తం 10 అంశాలున్నాయి.**

1. ఈ ప్రకటనలో హక్కులను బాలలందరూ అనుభవిస్తారు. బాలబాలికలు జాతి, లింగ, రంగు, భాష, మతం, రాజకీయం లేదా సామాజిక ఆవిర్భావం, ఆస్తి, పుట్టుక లేదా స్థితిలో తేడా లేకుండా అన్ని హక్కులకు అర్హులు.
2. బాలలు ప్రత్యేక సంరక్షణను అనుభవించాలి. స్వేచ్ఛాయుత, గౌరవప్రదమైన పరిస్థితుల్లో ఆరోగ్యకరంగా, స్వాభావికంగా, శారీరకంగా, మానసికంగా, నైతికంగా, ఆధ్యాత్మికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడానికి చట్టం లేదా ఇతర మార్గాల ద్వారా అవకాశాలు కల్పించాలి.
3. బాలబాలికలు పుట్టుకతో పేరు, జాతీయతకు అర్హులు.
4. బాలబాలికలు సామాజిక భద్రతా ప్రయోజనాలను అనుభవించాలి. ఆరోగ్యంగా పెరగడానికి, అభివృద్ధి చెందడానికి అర్హులు. ఇందు కోసం జనన పూర్వ, జననాంతర సంరక్షణతోపాటు తల్లీపిల్లల సంరక్షణ కోసం ప్రత్యేక శ్రద్ధ, రక్షణ కల్పించబడుతుంది. సరైన పోషకాహారం, గృహవసతి, వినోదం, వైద్యసేవలు పొందే హక్కు ఉంది.
5. శారీరకంగా, మానసికంగా లేదా సామాజికంగా బలహీనులైన పిల్లలకు ప్రత్యేక ఆదరణ, విద్య, సంరక్షణ అందించాలి.
6. సంపూర్ణ, సమ్మేళన మూర్తిమత్వ అభివృద్ధికి బాలలకు ప్రేమ, ఆదరణ కావాలి. వారు ఎక్కడ పెరిగినా సరైన సంరక్షణ -తిండి వాత్సల్యపూరిత, నైతిక, భౌతిక వాతావరణం కల్పించాలి. పిన్నవయస్సులో ఎంతో అవసరమైతే తప్ప తల్లి నుంచి వేరుచేయరాదు. సరైన కుటుంబ సంరక్షణ, సరిపడినంత ఆదాయమార్గాలు లేక బాలలకు సమాజం, ప్రభుత్వాధికారులు తగిన బాధ్యత వహించాలి. పేద కుటుంబాల్లో బాలల నిర్వహణ కోసం ప్రభుత్వమే ఆర్థిక లేదా ఇతర సహాయాన్ని అందించాలి.
7. కనీసం ప్రాథమిక స్థాయి వరకైనా ఉచిత, నిర్బంధ విద్య పొందడానికి బాలలు అర్హులు. సాధారణ సంస్కృతిని పెంచేలా, వారి సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి, వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడానికి, నైతిక, ఆధ్యాత్మిక జ్ఞానం కోసం సమాజానికి ఉపయోగపడే పౌరుడు అవడానికి ఆస్కారమిచ్చే విద్యను అందించాలి.

- బాలల అసక్తులు అనేవి వారు పొందే విద్యకే మార్గదర్శకాలుగా ఉండాలి. దీని కోసం తల్లిదండ్రులు బాధ్యత వహించాలి. ఆటలు, వినోదం పొందడానికి పూర్తి అవకాశాలను పిల్లలు పొందాలి. ఈ హక్కును పొందడానికి సమాజం, ప్రభుత్వాధికారులు చొరవ చూపాలి.

8. ఎలాంటి పరిస్థితుల్లోనైనా సంరక్షణ, సహాయం పొందేవారిలో పిల్లలు ప్రథమంగా ఉండాలి.
9. అన్ని రకాల నిర్లక్ష్యం, క్రూరత్వం, దోపిడీల నుంచి బాలలకు రక్షణ కల్పించాలి. ఏ రకమైన అక్రమ రవాణాకు వారు గురికాకూడదు. సరైన కనిష్ఠ వయస్సు వచ్చేవరకు పిల్లలను ఎలాంటి ఉద్యోగంలో చేర్చుకోరాదు. వారి ఆరోగ్యాన్ని లేదా విద్యను, శారీరక, మానసిక, నైతిక వికాసాన్ని ఆటంకపరిచే ఎలాంటి వృత్తి లేదా ఉద్యోగంలోకి ఎట్టి పరిస్థితుల్లోను అనుమతించకూడదు.
10. జాతి, మత, ఇతర వివక్షతలకు దారితీసే విధానాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించాలి. వారి శక్తిసామర్థ్యాలను తోటివారి సేవలకు వినియోగించేలా, స్నేహబంధం, సహనం, శాంతి, విశ్వ ఉదారత్వం పెంపొందేలా వీరిని పెంచాలి.

- పై ప్రకటనలోని అంశాలు ఏ దేశాల్లోను అమలు కాలేదు. దీంతో 'ఎగ్‌లెంటిబెగ్' అనే ఉపాధ్యాయురాలు యూఎన్‌వోలో ప్రత్యేక చొరవ చూపి, వీటి అమలుకు కృషి చేసింది. దీనివల్ల 20 నవంబర్ 1989న యూఎన్‌వో బాలల హక్కుల ఒడంబడికలో 180 దేశాలు సంతకాలు చేశాయి. అదే రోజున యూఎన్‌వో లోని సర్వప్రతినిధి సభ కూడా బాలల హక్కుల ఒప్పందం (Convention on the Right of the Child) ను ఆమోదించింది. అందుకే 20 నవంబరును అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. భారతప్రభుత్వం 11 డిసెంబర్, 1992న బాలల హక్కుల ప్రకటనను జారీచేసింది.
- 1979లో యూఎన్‌వో బాలల అంతర్జాతీయ సంవత్సరంగా ప్రకటించింది.
- 1989లో యూఎన్‌వో బాలల హక్కుల కమిషన్‌ను ఆమోదించింది.
- మనదేశంలో నవంబర్ 14 (నెహ్రూ జయంతి) బాలల దినోత్సవంగా జరుపుకొంటున్నాం.
- జూన్ 12కు ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినంగా జరుపుకొంటున్నాం. 24 జనవరి జాతీయ బాలికా దినోత్సవంగా జరుపుతున్నాం.

**బాలలు అంటే**

- బాల శ్రామికుల చట్టం (1986) 14 సంవత్సరాలు పూర్తికానివారు.
- బాలల న్యాయ చట్టం (1986) 18 సంవత్సరాలు దాటని బాలురు, 16 సంవత్సరాలు దాటని బాలికలు.
- హిందూ మైనారిటీ సంరక్షణ చట్టం (1986) 18 సంవత్సరాలు దాటని వారు మైనర్లు.
- మాతృత్వ సంక్షేమ చట్టం (1986) – మాతృగర్భంలో ఉన్నవారిని జన్మించని పిల్లలుగా నిర్వచించింది.
- యునైటెడ్ నేషన్స్ చైల్డ్ రైట్స్ ప్రకారం 18 సంవత్సరాల లోపు వారందరూ బాలలే. పుట్టుకతో వారికి కలిగే అవసరాలన్నీ వారి హక్కులే. ఆ హక్కులే బాలల హక్కులు. అంతర్జాతీయ ఒడంబడికల ప్రకారం 18 సంవత్సరాల్లోపు బాలలు 40 రకాల హక్కులను కలిగి ఉంటారు. వాటిని స్థూలంగా 4 రకాలుగా వర్గీకరించవచ్చు

1. జీవించే హక్కు
3. అభివృద్ధి చెందే హక్కు
2. రక్షణ పొందే హక్కు
4. భాగస్వామ్య హక్కు

**1. జీవించే హక్కు (మనుగడ హక్కు)**

- మంచి విద్యను పొందడం, ఆరోగ్యంగా జీవించడం, రక్షిత మంచినీరు పొందడం, ఆరోగ్యకర వాతావరణంలో జీవించడం, తల్లిదండ్రులతో కలిసి జీవించడం, గుర్తింపు కలిగి ఉండటం, ఏకాంతాన్ని కోరుకోవడం, స్వేచ్ఛగా బతకడం, గౌరవంగా జీవించడం, విశ్రాంతి కోరడం వంటి హక్కులన్నీ బాలలు కలిగి ఉంటారు.

**2. రక్షణ పొందే హక్కు (సంరక్షణహక్కు)**

- లింగవివక్ష, కులవి వక్ష, మత వివక్ష, ప్రాంత వక్ష, వర్ణ వివక్ష, దోపిడీ, దౌర్జన్యం, లైంగిక వేధింపులు వంటి అవమానాల నుంచి రక్షణ పొందే హక్కును బాలలు కలిగి ఉన్నారు. ఇవేకాక ప్రకృతి వైపరీత్యాలు, అంటువ్యాధులు, శిక్షలు, పని, మత్తుమందులు, హింస, ప్రమాదాల నుంచి బాలలు రక్షణ పొందే హక్కును కలిగి ఉంటారు వాళ్ల ఆరోగ్యంగా పెరగడానికి, అభివృద్ధి చెందడానికి అర్హులు. దాని కోసం జనపూర్వ, జననాంతర సంరక్షణతో పాటు తల్లీ పిల్లల సంరక్షణ కోసం ప్రత్యేక శ్రద్ధ, రక్షణ కల్పించాలి. సరైన పోషకాహారం, గృహవసతి, వినోదం, వైద్యసేవలు పొందే హక్కు పిల్లలు కలిగి ఉన్నారు.
- 1974లో నాటి జాతీయ బాలల విధానం పిల్లలకు తగినన్ని సేవలు, సౌకర్యాలు కల్పించాలని, తల్లి గర్భంలో ఉన్నకాలం నుంచి వారికి యుక్తవయస్సు వచ్చే వరకు వారి శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని పేర్కొంది. పిల్లల సమతౌల్య అభివృద్ధికి నిర్ణీత కాలపరిమితిలో అన్ని విధాలైన సౌకర్యాలను కల్పించి, వారికి అత్యవసరమైన సేవలను విస్తృతంగా అమలుపరచాలని కూడా ఈ విధానం పేర్కొంది.

**3. అభివృద్ధి చెందే హక్కు (వికాసహక్కు)**

- బాలలు శారీరక, మానసిక, సాంఘిక, సాంస్కృతిక, వృత్తిపర, ఆధ్యాత్మిక, నైతికంగా అభివృద్ధి చెందాలి. ప్రశంసలు పొందడం, స్వేచ్ఛగా ఆలోచించడం, సామాజిక సమానత్వం వంటి హక్కులు బాలలు కలిగి ఉంటారు.

**4. భాగస్వామ్యం హక్కు (పాల్గొనే హక్కు)**

- ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంఘాల ఏర్పాటు వంటి అంశాల్లో భాగస్వామ్యం పొందే హక్కు బాలలకు కలదు. భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, స్నేహపూర్వక జీవనం, ఇతరుల అభిప్రాయాల్ని గౌరవించడం కూడా ఈ కోవకే చెందుతాయి. ఈ హక్కులన్నీ బాలలకు ఉంటాయి.
- ఈ నాలుగు హక్కులతో పాటు, మన ప్రభుత్వం విద్యాభివద్ధి కోసం ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టాన్ని రూపొందించింది. బాలల ఆసక్తులు అనేవి వారు పొందే విద్యకు మార్గదర్శకాలుగా ఉండాలి. దీని కోసం తల్లిదండ్రులు బాధ్యత వహించాలి. ఆటలు, వినోదం పొందడానికి పూర్తి అవకాశాలను పిల్లలు కలిగి ఉండాలి. ఈ హక్కులు పొందడానికి సమాజం, ప్రభుత్వాధికారులు చొరవ చూపాలి.

**బాలల హక్కులను హరించే (కాలరాసే) పనులు:**

- భ్రూణహత్యలు, బాల్య వివాహాలు, వేధింపులు, వెట్టిచాకిరి, గనుల్లో పనులు, పత్తిచేలో పనులు, లింగ వివక్ష, పిల్లల అమ్మకం.

**బాలల హక్కులు – సంరక్షణ:**

- బాలల హక్కుల పరిరక్షణ ఒకరితో సాధ్యపడదు. ఇది అందరి బాధ్యతగా గుర్తిస్తేనే సాధ్యమవుతుంది. ముఖ్యంగా ప్రభుత్వం, తల్లిదండ్రులు, సమాజం, పాలకుల కృషి అవసరం.

**బాలల హక్కులు భారత రాజ్యాంగం:**

- 6-14 సంవత్సరాల బాలలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యా హక్కు – ప్రకరణ 21ఎ.
- 14 సంవత్సరాల వయస్సు వరకు ఎలాంటి ప్రమాదకరమైన పనుల్లో ఉండరాదు/ఉంచరాదు – ప్రకరణ 24 (Child labour Projibition and regulation Act 1986)
- ఎలాంటి దుర్వినియోగం నుండైనా రక్షణ పొందే హక్కు వృత్తిలో బలవంతపు ప్రవేశాల నుండి రక్షణ పొందే హక్కు – ప్రకరణ 39(ఇ)
- ఆరోగ్యకరమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యంతో అభివద్ధి చెందేందుకు సమాన అవకాశాలు, సదుపాయాల హక్కు దోపిడి నుండి భౌతికంగా, నైతికంగా, అనాథ కాకుండేలా బాల్యం యవ్వనాల్ని రక్షించుకునే హక్కు ప్రకరణ 39(1)
- సమానత్వపు హక్కు – ప్రకరణ 14
- మత, జాతి, కుల లింగ వివక్షతకు గురి కాకుండా ఉండే హక్కు ప్రకరణ 15
- అక్రమ రవాణా, కట్టుబానిసత్వం నుంచి రక్షణ పొందే హక్కు – ప్రకరణ 23
- సామాజిక అన్యాయం, అన్ని రకాల దోపిడి నుంచి రక్షణ హక్కు – ప్రకరణ 46
- మహిళలు, పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాటు ప్రకరణ 15(3)

**శ్రీతేజ పబ్లికేషన్స్ సౌజన్యంతో..**

## బాలల హక్కులను అమలు చేయడానికి ప్రభుత్వం చేసిన చట్టాలు

1) బాలల చట్టం –1933
2) బాలల ఉద్యోగ కల్పనా చట్టం 1938
3) కర్మాగారాల చట్టం –1948
4) కనీస వేతన చట్టం (1948) బాలలను ఏ రకమైన పనిలోకి తీసుకున్నా వారు ఈచట్టం ప్రకారం శిక్షార్హులు
5) ప్లాంటేషన్ కార్మిక చట్టం (1951) 12 సంవత్సరాలు నిండని బాలలను ప్లాంటేషన్ పనుల్లోకి తీసుకోరాదు.
6) గనుల చట్టం (1952) : 16 సంవత్సరాల్లోపు బాల శ్రామికులను గనుల్లో నియమించడం నిషేధం.
7) మోటారు రవాణా కార్మిక చట్టం (1961) 15 సంవత్సరాల్లోపు బాలలను మోటారు రవాణా రంగంలో నియమించరాదు.
8) ఏపీ సివిల్ సర్వీసెస్ (కాండక్ట్) రూల్స్ 1961: ప్రభుత్వ ఉద్యోగులైతే పిల్లలను ఏ రకమైన పనిలో పెట్టుకొన్నా ఈ చట్టం ప్రకారం శిక్షార్హులు
9) వెట్టి చాకిరి నిర్మూలన చట్టం (1976): బాలలను జీతగాళ్లుగా తీసుకుంటే నేరం
10) ఫ్యాక్టరీ చట్టం (1982) : 14 సంవత్సరాలు నిండని బాలబాలికలను ఫ్యాక్టరీ పనుల్లోకి తీసుకోరాదు.
11) బాల కార్మిక నిషేధ చట్టం (1986) : 14 సంవత్సరాల్లోపు వారిని పనుల్లోకి నియమించు కోవడం నిషేధం
12) బాల కార్మిక చట్టం 1986 ఏపీ షాప్స్/ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 1988 : 14 సంవత్సరాల్లోపు బాలలతో పనిచేయించే సంస్థల యజమానులు ఈ చట్టం ప్రకారం శిక్షార్హులు
13) జువైనల్ జస్టిస్ యాక్ట్ (2000): నేరారోపణల నుంచి విముక్తి పొందే హక్కు
14) బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చట్టం – 2005
15) బాలలకు ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం –2009
16) లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ చట్టం 2012
17) బాలల న్యాయం (బాలలపట్ల శ్రద్ధ, సంరక్షణ) సవరణ చట్టం –2013

- శ్రద్ధ, రక్షణ అవసరమైన బాలలు ముఖ్యంగా సంఘర్షణలో ఉన్న బాలల సంక్షేమం కోసం ఈ చట్టం చేశారు. ఈ చట్టం 18 సంవత్సరాల్లోపు వారిని బాలలుగా పేర్కొంటుంది. కుష్టు, క్షయ, హెపటైటిస్ –బి వంటి వ్యాధులకు గురైన బాలలకు ఎలాంటి వివక్ష లేకుండా సంరక్షణ అందించాలి.
- 12సంవత్సరాల్లోపు బాలబాలికలపై హత్యాచారాలకు పాల్పడిన వారికి మరణ శిక్షను విధించేలా మొదట మధ్యప్రదేశ్, తర్వాత రాజస్థాన్ రాష్ట్రాలు బిల్లులను ఆమోదించాయి.

## విద్య, ఉద్యోగ సమాచారం

### బ్యాంక్ ఆఫ్ బరోడాలో...

**బ్యాంక్ ఆఫ్ బరోడాలో రెగ్యులర్/కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 617
- **పోస్టులు:** సీనియర్ మేనేజర్, గ్రూప్ హెడ్, జోనల్ సేల్స్ మేనేజర్, సీనియర్ డెవలపర్, ఇంటిగ్రేషన్ ఎక్స్‌పర్ట్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 2
- **వెబ్‌సైట్:** www.bankofbaroda.in

### పవర్‌గ్రిడ్‌లో...

**పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 435
- **పోస్టులు:** ఇంజినీర్ ట్రెయినీ
- **విభాగాలు:** ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్, కంప్యూటర్ సైన్స్
- **అర్హతలు:** సంబంధిత బ్రాంచ్‌లో కనీసం 60 శాతం మార్కులతో బీఈ/బీటెక్ ఉత్తీర్ణత. వ్యాలిడ్ గేట్–2024 స్కోర్ ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 4
- **వెబ్‌సైట్:** https://www.powergrid.in

### షిప్‌యార్డ్‌లో....

**ఉడిపి కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 17
- **పోస్టులు:** ఏజీఎం, సీనియర్ మేనేజర్, మేనేజర్, డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్
- **విభాగాలు:** ఇంజినీరింగ్, పైపింగ్, ప్లానింగ్, ఫైనాన్స్ తదితరాలు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జూన్ 26
- **వెబ్‌సైట్:** www.cochinshipyard.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- గ్రూప్స్: జనరల్ స్టడీస్, సైన్స్ అండ్ టెక్నాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# పగిలిన తెలంగాణ కవి కంఠం అని దేన్ని అంటారు?



**గ్రూప్స్ ప్రత్యేకం**
**తెలంగాణ చరిత్ర-సంస్కృతి**

**1. బృహత్కథ ఏ భాషలో రాశారు?**
1) సంస్కృతం 2) పాతం
3) పైశాచీ 4) ఉర్దూ

**2. గుణాఢ్యుడు సొంత ఊరు?**
1) కొలిచెలమ 2) కొండాపురం
3) వేములవాడ 4) చరికొండ

**3. ఎన్. గోపి మొదటి రచనలను గుర్తించండి?**
1) చిత్ర దీపాలు 2) వంతెన
3) తంగేడు పూలు 4) ఎండపాడ

**4. నానీల నాన్న అని ఎవరిని అంటారు?**
1) అంపశయ్య నవీన్
2) గోరటి వెంకన్న
3) అలిశెట్టి ప్రభాకర్
4) ఎన్. గోపి

**5. కింది వాటిని జతపరచండి.**

| | |
|---|---|
| ఎ) బృహత్కథ | 1) గుణాఢ్యుడు |
| బి) బృహత్కథా మంజరి | 2) సోమదేవ సూరి |
| సి) కథాసరిత్సాగరం | 3) క్షేమేంద్రుడు |
| డి) బృహత్కథ శ్లోక సంగ్రహం | 4) బుధస్వామి |

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-1, బి-3, సి-4, డి-1 4) ఎ-4, బి-3, సి-2, డి-1

**6. పంచతంత్రం రచించినవారు?**
1) మల్లికార్జున పండితుడు
2. సోమదేవసూరి
3. విష్ణుశర్మ 4. బుధస్వామి

**7. గుణాఢ్యుడు ఏ జిల్లాకు చెందిన వాడు?**
1) మెదక్ 2) వరంగల్
3) ఖమ్మం 4) నల్లగొండ

**8. ఎన్. గోపి రచనలు గుర్తించండి?**
1) చుట్టకుదురు 2) జలగీతం
3) అమ్మపలుకు, ఫ్రీడమ్ ఫైటర్
4) పైవన్నీ

**9. నాలుగు పాదాలతో 20-25 అక్షరాలతో ప్రారంభించిన కవితారూపం?**
1) అమ్మపలుకు 2) నానీలు
3) చిత్రదీపాలు 4) ఏదీకాదు

**10. పండితత్రయంలో లేని వ్యక్తి ఎవరు?**
1) పాల్కురికి సోమనాథుడు
2) శ్రీపతి పండితుడు
3) మంచన పండితుడు
4) మల్లికార్జున పండితుడు

**11. వీరశైవాన్ని ప్రచారం చేసిన తెలంగాణ తొలి కవి ఎవరు?**
1) మల్లికార్జున పండితులు
2) మంచన పండితులు
3) శ్రీపతి పండితులు
4) ఎవరూ కాదు

**12. వరంగల్ జిల్లా వావిరాల గ్రామంలో జన్మించిన తెలంగాణ కవి?**
1) గోరటి వెంకన్న
2) అలిశెట్టి ప్రభాకర్
3) దొంగరి నవీన్
4) జూలూరి గౌరీ శంకర్

**13. కింది వారిలో వచన కవిత్వంలో ప్రముఖుడు?**
1) ఎండూరి సుధాకర్
2) సంగిశెట్టి శ్రీనివాస్
3) మారన
4) జూలూరి గౌరీశంకర్

**14. అంపశయ్య నవీన్‌కు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం తెచ్చిపెట్టిన నవల?**
1) చీకటి రోజులు 2) కాలరేఖలు
3) అంపశయ్య 4) వంతెన

**15. అత్యవసర పరిస్థితిని వివరించే దొంగరి నవీన్ గ్రంథం?**
1) చీకటి రోజులు 2) కాలరేఖలు
3) అంపశయ్య 4) వంతెన

**16. దొంగరి నవీన్‌కు పేరు తెచ్చిన నవల?**
1) రక్తరేఖ 2) చీకటి రోజులు
3) అంపశయ్య 4) కాలరేఖలు

**17. మల్లికార్జున పండితులు రచించిన కన్నడ గ్రంథం?**
1) శీల సంపాదన
2) అమరేశ్వరాష్టకం
3) రుద్ర మహిమ
4) బసవలింగ నామావళి

**18. మల్లికార్జున పండితుల సంస్కృత గ్రంథాలు గుర్తించండి?**
1) అమరేశ్వరాష్టకం
2) లింగోద్భవ గద్యం
3) గణసహస్రమాల రుద్ర మహిమ
4) పైవన్నీ

**19. కింది వారిలో మల్లికార్జున పండితుల కృతులు గుర్తించండి?**
1) శీలసంపాదన
2) శివగణసహస్రమాల
3) సద్గురు రగడ 4) 1, 2

**20. తెలంగాణ చారిత్రక నవల అని చుక్కా రామయ్య ప్రశంసించిన దొంగరి నవీన్ రచన?**
1) కాలరేఖలు 2) మంటజెండాలు
3) అంపశయ్య 4) చీకటి రోజులు

**21. కింది వాటిలో ఎన్.గోపి రచన కానిది?**
1) తంగేడు పూలు 2) వంతెన
3) చీకటి రోజులు 4) కాలరేఖలు

**22. పండితత్రయంలో మూడో వ్యక్తి?**
1) పాల్కురికి సోమనాథుడు
2) శ్రీమతి పండితుడు
3) మంచన పండితుడు
4) మల్లికార్జున పండితుడు

**23. పాల్కురికి సోమనాథుడి స్వగ్రామం?**
1) కొండాపురం 2) కాకునూరు
3) కొలిచెలమ 4) పాలకుర్తి

**24. పాల్కురికి సోమనాథుడు ఏ కాకతీయ చక్రవర్తి సమకాలికుడు**
1) ప్రతాపరుద్రుడు -2
2) ప్రతాపరుద్రుడు-1
3) రుద్రమదేవి 4) బేతరాజు

**25. కింది వారిలో దేశీకవితా బ్రహ్మ ఎవరు?**
1) మల్లినాథుడు 2) బద్దెన
3) మారన
4) పాల్కురికి సోమనాథుడు

**26. తెలుగులో తొలి విజ్ఞాన సర్వస్వం**
1) బసవ పురాణం
2) వృషాధిపశతకం
3) పండితారాధ్య చరిత్ర
4) అనుభవసారం

**27. పాల్కురికి సోమనాథుడి రచనలను జతపరచండి.**

| | |
|---|---|
| ఎ) తొలి దేశీ పురాణం | 1) అనుభవసారం |
| బి) తొలి విజ్ఞాన సర్వస్వం | 2) బసవపురాణం |
| సి) తొలి కృతి | 3) వృషాధిప శతకం |
| డి) తొలి తెలుగు శతకం | 4) పండితారాధ్య చరిత్ర |

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-2, బి-4, సి-1, డి-3
3) ఎ-2, బి-4, సి-3, డి-1 4) ఎ-4, బి-3, సి-2, డి-1

**28. పాల్కురికి సోమనాథుని గురించి సరైన వ్యాఖ్యలు ఏవి?**
ఎ) తల్లి శ్రియాదేవి, తండ్రి విష్ణు రామిదేవుడు
బి) శిక్షాగురువు కట్టకేరి పోతి దేవర, దీక్షా గురువు గురులింగాచార్యుడు
సి) సోమదేవ భాష్యం, రుద్రభాష్యం, బసవోదాహరణం, చతుర్వేద సారం ఇతను రచించిన గ్రంథాలు
డి) బసవరగడ అనేది కన్నడలోని రగడ ప్రక్రియకు అనువాదం
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, సి, డి 4) ఎ, సి, డి

**29. మొదట చిత్రకారుడిగా ఉండి తర్వాత కవిగా మారిన వ్యక్తి?**
1) అంపశయ్య నవీన్
2) దొంగరి నవీన్
3) ఎన్. గోపి
4) అలిశెట్టి ప్రభాకర్

**30. అలిశెట్టి ప్రభాకర్ స్వగ్రామం?**
1) తెల్కపల్లి 2) వావిరాల
3) జగిత్యాల 4) గౌరారం

**31. అలిశెట్టి ప్రభాకర్ కవితా సంపుటాలు గుర్తించండి?**
1) చురకలు, రక్తరేఖ
2) మంటలు, జెండాలు
3) ఎర్ర పావురాలు
4) పైవన్నీ

**32. అలిశెట్టి ప్రభాకర్ తన ఏ కవితలో ఆత్మహత్యలు చేసుకోవద్దు అని వివరించాడు?**
1) అక్టోపస్ 2) జీవితం
3) ఎర్రపావురాలు 4) చురకలు

**33. కింది వారిలో సహజ కవి ఎవరు?**
1) మల్లినాథుడు 2) మారన
3) బద్దెన 4) బమ్మెర పోతన

**34. బమ్మెర పోతన గురించి సరికానిది?**
ఎ) స్వస్థలం బమ్మెర
బి) ఇతని గురువు ఇవటూరి సోమశేఖరుడు
సి) సమస్త తెలంగాణ గర్వించదగ్గ కవి
డి) మార్కండేయ పురాణం ఇతని రచన
1) ఎ, బి 2) బి, సి, డి
3) ఎ, బి, సి, డి 4) డి మాత్రమే

**35. తొలి తెలుగు దండక కావ్యం?**
1) భోగినీ దండకం
2) వీరభద్ర విజయం
3) నారాయణ శతకం
4) ఆంధ్రమహాభాగవతం

**36. తొలి విప్లవ కవి?**
1) మారన 2) పోతన
3) బద్దెన 4) మల్లినాథుడు

**37. పోతన రచనలు గుర్తించండి?**
1) నారాయణ శతకం
2) ఆంధ్రమహాభాగవతం
3) వీరభద్ర విజయం, భోగినీ దండకం
4) పైవన్నీ

**38. వాయు పురాణం ఆధారంగా రాసిన కావ్యం ఏది?**
1) వీరభద్ర విజయం
2) ఆంధ్రమహాభాగవతం
3) నారాయణ శతకం
4) భోగినీ దండకం

**39. దీర్ఘకవితల దిట్ట అని ఎవరిని అంటారు?**
1) సంగిశెట్టి శ్రీనివాస్
2) జూలూరి గౌరీశంకర్
3) ఎండూరి సుధాకర్
4) పరవస్తు లోకేశ్వర్

**40. పగిలిన తెలంగాణ కవికంఠం అని దేన్ని అంటారు?**
1) నల్లతల్లి 2) ముసాఫిర్
3) పొక్కిలి 4) వర్తమానం

**41. పొక్కిలి అంటే?**
1) పొట్ట 2) మెడ
3) బొడ్డు 4) ఏదీకాదు

**42. పొక్కిలి ఆధునిక కవుల సంచిక ఎవరి సమక్షంలో వెలువడింది?**
1) అంపశయ్య నవీన్
2) సంగిశెట్టి శ్రీనివాస్
3) పరవస్తు లోకేశ్వర్
4) జూలూరి గౌరీశంకర్

**43. సలాం హైదరాబాద్ రచయిత ఎవరు?**
1) జూలూరి గౌరీ శంకర్
2) బూర్గుల రామకృష్ణారావు
3) అల్లం నారాయణ
4) పరవస్తు లోకేశ్వర్

**44. తెలంగాణ తొలి రాజకీయ పత్రిక?**
1) నీలగిరి 2) రయ్యత్
3) గోల్కొండ 4) తెనుగు

**45. పరవస్తు లోకేశ్వర్ రచనలు ఏవి?**
1) వ్యక్తి చిత్రాలు
2) ముసాఫిర్
3) ఛత్తీస్‌గఢ్ సాహసయాత్రలు, సిల్క్ రూట్‌లో సాహస యాత్ర
4) పైవన్నీ

**46. మార్కేండేయ పురాణం గ్రంథ రచయిత?**
1) మారన 2) గౌరన
3) బద్దెన 4) మల్లినాథుడు

**47. కింది వారిలో సరససాహిత్య లక్షణ చక్రవర్తి ఎవరు?**
1) బమ్మెర పోతన
2) మడికి సింగన
3) గోన బుద్ధారెడ్డి 4) గౌరన

**48. సుమతీశతకం, నీతిశాస్త్ర ముక్తావళి గ్రంథాల రచయిత ఎవరు?**
1) వేముల వాడ భీమకవి
2) పిల్లలమర్రిపిన వీరభద్రుడు
3) బద్దెన
4) మారన

**49. గౌరన రచనలను గుర్తించండి?**
1) హరిశ్చంద్రోపాఖ్యానం
2) నవనాథ చరితం
3) లక్షణ దీపిక 4) పైవన్నీ

**50. మల్లినాథుడు స్వస్థలం?**
1) బమ్మెర 2) కొలిచెలిమ
3) కొండాపురం 4) పాలకుర్తి

**51. ప్రథమాంధ్ర మహాపురాణ కర్త?**
1) మారన 2) గౌరన
3) మల్లినాథుడు 4) పోతన

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3 | 2-2 | 3-3 | 4-4 |
| 5-2 | 6-3 | 7-1 | 8-4 |
| 9-2 | 10-1 | 11-1 | 12-3 |
| 13-1 | 14-2 | 15-1 | 16-3 |
| 17-4 | 18-4 | 19-4 | 20-1 |
| 21-3 | 22-4 | 23-4 | 24-1 |
| 25-4 | 26-3 | 27-2 | 28-3 |
| 29-4 | 30-3 | 31-4 | 32-2 |
| 33-4 | 34-4 | 35-1 | 36-2 |
| 37-4 | 38-1 | 39-2 | 40-3 |
| 41-3 | 42-4 | 43-4 | 44-1 |
| 45-4 | 46-1 | 47-4 | 48-3 |
| 49-4 | 50-2 | 51-1 | |